# అన్నదాత సుఖీభవ వేలి ముద్రలకు ఫోర్టబులిటీ

**- ఆంధ్రప్రదేశ్‌లో ఏ సచివాలయంలోనైనా వేలి ముద్రలు వేసుకోవచ్చు**

**- అది ఈ ఒక్క సుఖీభవ పథకానికి మాత్రమే**

అగళి, జూన్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమా చేయాలని నిర్ణయించి తేదీలను ఖరారు చేసింది. గతంలో వేరేపథకాలకు సంబంధిత సచివాలయాల్లో మాత్రమే వేలి ముద్రలు వేయాల్సి ఉండేది. ఈ అన్నదాత సుఖీభవ పథకానికి మాత్రం రాష్ట్రంలోని ఏ సచివాలయంలోనైనా వేలి ముద్రలు వేసి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ డబ్బులనుపొందేవెసులుబాటును రైతులకు కల్పించింది. అందుకే మండలంలోని రైతులు ఏ పంచాయితీ వారైనా ఏ సచివాలయం దగ్గరకి వెళ్లినా సుఖీభవ వెబ్‌సైట్‌లో వేలిముద్రలు వేసి అప్‌డేట్ చేసుకోవచ్చు. ఓటిపి చెప్పనవరం లేదు.

# బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

అమరాపురం జూన్ 17 ప్రభాతవార్త



ఉపాధ్యాయులకు సన్మాన దృశ్యం

మండలంలోని అమరాపురం ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళుతున్న కళాశాల ప్రిన్సిపాల్ జి.ఓ బుళపతి తో పాటు ఉపాధ్యాయులకు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్ ఓబుళపతి, ఉపాధ్యాయులుసంజన్న, మోహన్ కృష్ణ, సత్యం,రామసుబ్బయ్య, అల్లాబకాష్, శేఖర్, వేణుగోపాల్, బాల నాగిరెడ్డి,అమ్మా జాన్, అనిల్ కుమార్ లను పాఠశాల కమిటీ చైర్మన్ రాధమ్మ, వైస్ చైర్మన్ నాగన్నల ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఓబులపతి మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీ అన్నది సహజమని, కావున వచ్చే ఉపాధ్యాయులతో క్రమశిక్షణతో మెలిగి మంచి విద్యార్థులుగా పేరు పొంది పరీక్షల్లో మంచి మార్కులుసాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొనిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ మహమ్మద్ అలీ, సల్మాన్ బేగం, మద్దిలేటి, మరియు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు నాగవేణి, శ్రీదేవి, రమేష్, సుజాత, ఒకేషనల్ ఉపాధ్యాయులు మంజునాథ్, చంద్రకళ అదేవిధంగా కంప్యూటర్ ఆపరేటర్లు మంజునాథ్ ,నవీన సిబ్బంది పర్వతమ్మ, సిద్ధ లింగమ్మలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ మహా సంఘం జిల్లా అధ్యక్షులుగా కైపా ద్వారకనాథ శర్మ

ధర్మవరం రూరల్ జూన్17 ప్రభాతవార్త

అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ కైపా ద్వారకా నాదశర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి ప్రసాదుశర్మ ఆదేశాలు అందాయి. సందర్భంగా బ్రాహ్మణ సంఘం నూతన జిల్లా అధ్యక్షులు కైపా ద్వారకానాథ్ శర్మ మాట్లాడుతూ తనను ఏకగ్రీవం గా ఎంపిక చేయడంలో కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ, రాష్ట్ర పతినిధి అనంత కుమారి, రాష్ట్ర ఏబీవీఎం ఈడి సెల్ స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ రానువ నరేష్ కుమార్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో బ్రాహ్మణ బలోపేతానికి కృషి చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులను అలాగే జిల్లా కమిటీని ఏర్పాటు చేశాలా కృషి చేస్తూ బ్రాహ్మణు ల ఉన్నతికి శక్తివంచన లేకుండా పని చేయడం జరుగుతుందన్నారు.

# స్టేట్ బ్యాంక్ నూతన మేనేజర్ గా చంద్రశేఖర్

బత్తలపల్లి,జూన్ 17 ప్రభాతవార్త



స్టేట్ బ్యాంక్ నూతన మేనేజర్ కొంకా చంద్రశేఖర్

మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బత్తలపల్లి బ్రాంచ్ మేనేజర్ గా కొంకా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బత్తలపల్లి బ్రాంచ్ లో తనను కలిసిన విలేకరులతో నూతన మేనేజర్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో స్టేట్ బ్యాంకు నందు పంట రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని రైతులకు సూచించారు. పంట రుణాలు పొందిన రైతులు గడువులోగా రుణాలు రెన్యూవల్ చేసుకుంటే వడ్డీలేని రుణం, బీమాకు అర్హులవుతారన్నారు.జూన్ 30 వరకు ఆయా గ్రామాల రైతులు రుణాలను రెన్యూవల్ చేసుకోవాలన్నారు.రైతులు పట్టాదారు పాసుపుస్తకం, వన్ బీ, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ కాఫీలతో పాటు జామీనుదారునితో బ్యాంకులో సంప్రదిస్తే రుణాలు రెన్యూవల్ చేస్తామన్నారు.మరిన్ని వివరాలకు బ్యాంకు అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. స్టేట్ బ్యాంకు నుండి వివిధ రకాల రుణాలు పొందిన వారు సకాలంలో అప్పులు చెల్లిస్తే మరింత మందికి రుణాలు ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. తాను అనంతపురం స్టేట్ బ్యాంకు నుండి బత్తలపల్లి కి బదిలీ కాగా, ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ సుభాష్ కదిరి బ్రాంచ్ కు బదిలీ అయినట్లు తెలిపారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

బత్తలపల్లి, జూన్ 17 ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశం బుధవారం బత్తలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10. గంటలకు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన ఏర్పాటు చేశామన్నారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

# బ్లడ్ బ్యాంక్ సభ్యులు నితిన్ రెడ్డి స్ఫూర్తిని మరువలేము

మడకశిర టౌన్ జూన్ 17, ప్రభాతవార్త



నితిన్ రెడ్డిని సన్మానిస్తున్న రజిని

ఉమ్మడి అనంతపురం జిల్లా లోని ధర్మవరం చెందిన అనాథ మహిళ రజినికి వైద్య ఆరోగ్యపరంగా వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకులు నితిన్ రెడ్డి అందించిన స్ఫూర్తిని ఎప్పటికీ మరువలేమని వక్తులు స్నేహితులు పేర్కొన్నారు.అనాధ మహిళ రజినికి రెండు కిడ్నీలు దెబ్బతిని బాధపడుతున్న సమయంలో నితిన్ రెడ్డి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతోపాటు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి ఆర్థిక సహాయం కూడా చేయించారు. ధర్మవరం పట్టణంలో మంగళవారం స్వర్గీయ అనాధ మహిళ రజిని ప్రథమ వర్ధంతి సందర్భంగా దాతలు రజిని ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆమెకు స్ఫూర్తిగా నిలిచిన నితిన్ రెడ్డిని దాతలు స్నేహితులు ఘనంగా సన్మానించారు చిన్న వయసులోనే నితిన్‌రెడ్డి సామాజికసేవ చేయడం హర్ష నియమన్నారు. ఈయనను ఆదర్శంగా తీసుకొని యువత సేవా కార్యక్రమాలు చేస్తూ అనాధలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ ప్రాంతం కాకపోయినా మడకశిర ప్రాంతానికి చెందిన జక్కేపల్లి నితిన్ రెడ్డి స్ఫూర్తిని ఎప్పటికీ మరువలేమని గుర్తు చేశారు.

# 15 లక్షలతో డ్రైనేజ్ ఏర్పాటుకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం

అమరాపురం జూన్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలో ఆలదపల్లి గ్రామం నందు 15 లక్షల జిల్లా పరిషత్ నిధుల క్రింద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు గాను భూమి పూజ కార్యక్రమాన్ని మంగళవారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించారు.శనేశ్వరస్వామి దేవాలయంలో విశేష పూజలు అనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీ లు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల ను చేపట్టడానికి ఎల్లవేళలా కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివ రుద్రప్ప ఎంపీడీవో రామారావు, తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఆర్డబ్ల్యూఎస్ డి మనో నాయక్ ,వ్యవసాయ అధికారి మంజునాథ్, ఈవోఆర్డి సుధాకర్.మరియు జడ్పీటీసీ స్వారక్క నరసింహమూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ఇప్పేస్వామి, నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్, మాజీ సర్పంచ్ పాండురంగప్ప, తమ్మడేపల్లి మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, "పరమేశ్వరప్ప పేలుబండ రామన్న, టీచర్ గోవిందప్ప, ఈరన్న, డీలర్ రమేష్ నరేష్ నాగరాజు, రామకృష్ణ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయ కుమార్,యంజారప్ప, ఫీల్డ్‌అసిస్టెంట్ ముద్దరాజు,కేఎన్ఎం శివకుమార్ యాదవ్, నాగోనపల్లి మంజునాథ్, నాగరాజ్, డీలర్లు తిప్పేస్వామి, శివరం జనసేన అధ్యక్షుడు శివకుమార్, గోపాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర కిట్లు పంపిణీ..

చెన్నేకొత్తపల్లి, జూన్, 17(ప్రభాతవార్త

మండల కేంద్రమైన, చెన్నేకొత్తపల్లి, లోని, మోడల్ స్కూల్ అలాగే కస్తూరిబా, పాఠశాల,నందు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పాఠశాల కిట్లను, బుక్స్‌లను పంపిణి చేయు కార్యక్రమం,గౌరవ శాసన సభ్యులు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ, చేతుల మీదుగా బుధవారం ఉదయం పంపిణీ కార్యక్రమం జరుగునని మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, చెన్నె కొత్తపల్లి అధ్యక్షులు చెన్నకేశవ గౌడ్ ఒక ప్రకటనలు తెలియజేశారు, కావున మండలంలోని క్లస్టర్లు ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జీ లు,బూత్ ఇంచార్జీ లు, గ్రామకమిటి అధ్యక్షులు,సీనియర్ నాయకులు క్రియాశీలక నాయకులు మహిళలు యువత అనుబంధ కమిటీ నాయకులు కార్యకర్తలు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, జనసేన పార్టీ కుటుంబ సభ్యులు, బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు,కూటమి పార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ వెబ్ సైట్‌లో వేలిముద్రలు వేయండి

**- ఓటిపి చెప్పనవసరం లేదు**

అగళి, జూన్ 17 ప్రభాతవార్త

ఈనెల 22 నుండి రైతులకు రైతులకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు వేయడానికి తేదీలను ఖరారు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి విధివిధానాలను ఖరారు చేసింది. ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుల కోసం అన్నదాత వెబ్ సైట్‌ను ప్రవేశపెట్టింది. ఈనెల 18లోగా రైతులందరూ సచివాలయాలకు వెళ్లి వేలిముద్రం వేయాలి, ఓటిపి చెప్పనవసరం లేదు. గతంలో పీఎంకిసాన్ భూఆధార్ చేసుకున్నవారు. వేలిముద్రలు వేయాల్సిన అవసరం లేదు.అలా వేయనివారు తప్పనిసరిగా వేలిముద్ర వేస్తేనే అన్నదాత సుఖీభవ డబ్బులు రైతులఖాతాల్లోకి జమవుతాయి. తప్పనిసరిగా రైతులందరూ గమనించాలని వ్యవసాయ శాఖ ఉద్యోగులు చంద్ర వసంత నాయక్ తెలిపారు.

# విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

**- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం**

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



హాజరైన తల్లికి వందనం పథకం లబ్దిదారులైన విద్యార్థులు

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాన్కర్, కార్యదర్శి మోపిడి గోవిం దు, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఎం.రామాంజినేయులు, పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, టీడీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ ఎం.వరప్రసాద్ సీనియర్ నాయకులు యేళ్ళ తిమ్మప్ప అన్నారు. పట్టణంలోని ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు బి.గోపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందన పథకం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం లబ్దిదారులైన విద్యార్థుల తల్లులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాడు ఎన్నికల సమయంలో విద్యార్థులకిచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక కుటుంబంలో ఎంత మంది చదువుకొంటున్న పిల్లలుంటే అంతమందికి కూడా 15వేల రూపాయలు చొప్పున వారి తల్లుల ఖాతాల్లో పాఠశాలలు పునః ప్రారంభమైన రోజు నుండే జమ చేయడం జరిగిందని ఇది మంచి ప్రభుత్వమన్నారు. అంతే కాకుండా పాఠశాలల తెరిచిన రోజు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కాగా హెచ్ఎం సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల ప్రహరీగోడ ఒక వైపు ఎత్తు పెంచాలని, వాష్ రూమ్‌లు నిర్మించాలని, వాటర్ ఫిల్టర్‌ను మరమ్మతులు చేయించాలని ఈ సమస్యలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లాలని కార్యక్రమానికి హాజరైన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ ఉపాధ్యక్షులు ఈడిగ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు రాయంపల్లి ఓబుల్‌రెడ్డి, ప్రభాకర్, భరత్‌కుమార్, బుడెన్, ఆటో శీనా, పల్లా హరినాథ్, శంకర సుదర్శన్, వడ్డే లాలుస్వామి, యుసూఫ్, బుసీ, కాప్పుడి శీనా తదితరులు పాల్గొన్నారు.

# వై.ప్రణయ్‌రెడ్డి, రోహితరెడ్డిల వివాహ మహోత్సవానికి విచ్చేయండి

**- మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యేలు వై.విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి**



మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఉరవకొండ, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేలు వై.విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి కుటుంబ సభ్యులు

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

ఆగస్టు 14వ తేదీన అనంతపురంలో జరిగే వైఎస్సార్‌సీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి, రోహితరెడ్డిల వివాహ మహోత్సవానికి విచ్చేయాలని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను ఉరవకొండ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే



నూతన వధూవరులు వై.ప్రణయ్‌రెడ్డి, రోహితరెడ్డిలను అభినందిస్తున్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆహ్వానించారు. వివాహ బంధంతో త్వరలో ఒక్కటవుతున్న వై.ప్రణయ్‌రెడ్డి, రోహితరెడ్డి కుటుంబ సభ్యులతోపాటు మంగళవారం తాడేపల్లిలోని నివాసంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను కలిసి వివాహ శుభలేఖను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాలిసెట్-2025 వెబ్ కౌన్సిలింగ్‌పై నేడు అవగాహన సదస్సు

**- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అష్రఫ్ అలీ**

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అష్రఫ్ అలీ

పాలిసెట్-2025 వెబ్ కౌన్సిలింగ్‌పై ఈనెల 18వ తేదీన బుధవారం (నేడు) మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10.30 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.అష్రఫ్ అలీ తెలిపారు. మంగళవారం ఆయన కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వై.సురేష్‌బాబు, జనరల్ సెక్షన్ విభాగాధిపతి వి.నరసింహారెడ్డితో కలిసి మాట్లాడారు. డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 21వ తేదీ నుండి పాలిసెట్ కౌన్సిలింగ్ ప్రారంభమవుతున్న దృష్ట్యా ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవగాహన సదస్సుకు పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరై ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు ప్రక్రియ, ధ్రువపత్రాల పరిశీలన విధానం, ఆప్షన్ల నమోదు, ఆప్షన్ల రద్దు, ఆప్షన్ల మార్పు, సీట్ల కేటాయింపు విధానం, సెల్ఫ్ జాయినింగ్ రిపోర్టు ప్రక్రియలను క్లుప్తంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులు వివరించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సదస్సుకు హాజరై సందేహాలను నివృత్తి చేసుకొని పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశించాలని ప్రిన్సిపాల్ కె.అష్రఫ్ అలీ వివరించారు.

# మద్యం దుకాణం లైసెన్స్‌కు దరఖాస్తుల స్వీకరణ

**-ఎక్సైజ్ సిఐ ఉమాదేవి**

గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త



ఎక్సైజ్ సిఐ ఉమాదేవి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్ శాఖ సర్కిల్ పరిధిలో పెద్దవడుగూరు మండలం ఏటి/72 మద్యం షాప్ నిర్వహణకై దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ ఉమాదేవి తెలిపారు. ఆసక్తి వున్నవారు 2 లక్షల రూపాయల మేర నాన్ రిఫండబుల్ డిపాజిట్‌తో ఈనెల 19 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా పరిధిలోని 10 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో దరఖాస్తులను చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈనెల 21న లాటరీ పద్ధతిన షాపులను కేటాయించడం జరుగుతుందని ఆమె వివరించారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్ హైబ్రిడ్ పరిధిలో దరఖాస్తులను సమర్పించవచ్చునని ఆమె తెలిపారు.

# విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత

గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త



విద్యార్థులకు కిట్లను అందచేసిన దృశ్యం

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి వారి అభివృద్ధికి పాటుపడుతోందని ఎమ్మెల్యే జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, మండల విద్యాశాఖాధికారి రవినాయక్‌లు పేర్కొన్నారు. మంగళవారం గుత్తి ఆర్ఎస్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 72 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు వున్నాయన్నారు. ఇందులో 8596 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వారికి 3.18 కోట్ల విలువైన విద్యా మిత్ర కిట్లను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామాంజనమ్మ, టిడిపి కన్వీనర్ ఎంకె చౌదరి, టిడిపి ఇన్‌చార్జ్ కొనకొండ్ల సూరి, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో యువకుడు ఆత్మహత్య

గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త



యువకుడు మృతి చెందిన దృశ్యం

గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో వున్న జగనన్న కాలనీలో నివాసం వుండే ఇంతియాజ్ (24) అనే యువకుడు మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు గల కారణాలు తెలియరాలేదు. ఈ సంఘటనపై ఇప్పటిదాకా పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# గోరంట్ల రాజీవ్‌కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**-ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడి కేంద్రాల్లో విద్య**

**-సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్న సిడిపిఒ శాంతలక్ష్మి**

గోరంట్ల, జూన్ 17 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఒ

పట్టణంలోని రాజీవ్‌కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఒ శాంతలక్ష్మి, ఎంపిపిస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలో 3 సంవత్సరాలు పూర్వ ప్రాథమికవిద్య పూర్తిచేసుకున్న 8 మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించి అంగన్‌వాడిలోఇచ్చే పూర్వ ప్రాథమిక విద్య సర్టిఫికెట్ అందచేశారు. అనంతరం పిల్లలను రాజీవ్‌కాలనీలో వున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లల పేర్లను నమోదు చేయించారు. ఈ సందర్భంగా సిడిపిఒ తల్లులతో మాట్లాడుతూ పిల్లలకు 6 సంవత్సరాలు పూర్తయ్యే వరకు అంగన్‌వాడి కేంద్రాల్లోనే విద్యనందించాలని, ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలను బాగా అభివృద్ధి చేస్తోందని, ఇప్పుడు అంగన్‌వాడి కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు మనోహరమ్మ, లక్ష్మీ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ఎంఇఒలపై చర్యలు తీసుకోవాలి

**-సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఆర్డీఒకు వినతి**



ఆర్డీఒ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేస్తున్న సిపిఐ ఎంఎల్ నాయకులు

గుంతకల్లు, జూన్ 17 ప్రభాతవార్త

ప్రైవేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై విద్యాహక్కు చట్టాన్ని నిర్వీరం చేస్తున్న ఎంఇఒలపై చర్య తీసుకోవాలని మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఒ శ్రీనివాస్‌కు విన్నవించారు. అనంతరం ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా అడ్మిషన్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యం ముందుగానే డబ్బులు చెల్లించాలని వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పట్టణంలోని శ్రీచైతన్య, భాష్యం, నారాయణ, రోటరీ స్కూల్, రాఘవ, విశ్వభారతి, మాంటిస్సోరి కార్పోరేట్ పాఠశాలల్లో ఈ తంతు జరుగుతోందన్నారు. ఇంత జరుగుతున్నా మండల విద్యాధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన పేద విద్యార్థులు ఈ చట్టం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. అయితే పాఠశాలల యాజమాన్య ధన దాహానికి పేద విద్యార్థులు నష్టపోయే ప్రమాదం వుందన్నారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుండడం ఎంతవరకు సమంజసమన్నారు. బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్న ఎంఇఒలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డివిజన్ కమిటీ సభ్యులు సత్తార్, నాయకులు రామాంజనేయులు, రామదాస్, బాష, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలికను గంటలో తల్లిదండ్రులకు అప్పగించిన సీఐ జగదీష్

అనంతపురం రూరల్, జూన్ 17 ప్రభాతవార్త



తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన సీఐ జగదీష్

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ అజయ్ గోస్ కాలనీలో నివసించే బొమ్మలాట మహేష్ కుమారై బొమ్మలాట మోక్షిత, వయస్సు 12 సంవత్సరాలు బాలిక కనబడట లేదని బాలిక తల్లిదండ్రులు సీఐకి ఫిర్యాదు చేయడంతో వెంటనే సీఐ జగదీష్ తన సిబ్బందిని అలర్ట్ చేసి సిబ్బంది సహాయంతో గంట వ్యవధిలోనే సదరు బాలిక కేకే కాలనీ పంచాయతీ నందమూరి నగర్ లో ఉన్నట్టుగా గుర్తించి పోలీస్ స్టేషన్ కి తీసు కొని వచ్చి బాలిక తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని నాలుగో పోలీస్ స్టేషన్ సీఐ జగదీష్ తెలిపారు. తప్పిపోయినతమ బిడ్డను గంటలో తమకు అప్పగిం చిన సీఐ జగదీష్ కు, పోలీసులకు బాలిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ సీఎం వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ కలిసిన సునీల్ దత్తరెడ్డి

అనంతపురం రూరల్, జూన్ 17 ప్రభాతవార్త



మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన సునీల్‌దత్త రెడ్డి

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి వైఎస్ఆర్సిపి యూత్ నాయకుడు, ఎంపీటీసీ సునీల్ దత్తరెడ్డి వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ సిపి నాయకులను, కార్యకర్తలను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాలను, అదేవిధంగా రూరల్ మండలంలో, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వివరించడం జరిగిందని సునీల్ దత్త రెడ్డి తెలియజేశారు.

# నేడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**-నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి డి.తిప్పేనాయక్**

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణల విషయమై చర్చించడానికిగాను ఈనెల 18వ తేదీన బుధవారం (నేడు) ఉదయం 11 గంటలకు ఉరవకొండ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో 149 అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో ఈ సమావేశం జరుగుతుందన్నారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ, బీజేపీ, కాంగ్రెస్, ఆప్, సీపీఐ, సీపీఎం, జనసేన, బీఎస్పీ పార్టీలకు చెందిన ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

## డయేరియా నిర్మూలనపై అవగాహన పోస్టర్ల విడుదల చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



పోస్టర్ను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా(వైద్యం), జూన్17, ప్రభాతవార్త

డయేరియా నిర్మూలన కొరకు క్యాంపెయిన్ పోస్టర్ లను మరియు పాంప్లెట్లను కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు డయేరియాకు సంబంధించి మరణాలు సంభవించకుండా జూన్ 15 నుండి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆశాలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఏం. ఎల్.హెచ్.పి.లు(సి.హెచ్.ఓ ) లు ఇంటింటా సర్వే చేసి 5 సం. లోపు ఉన్న పిల్లల తల్లులకు డయేరియా మీద అవగాహన కల్పించి శానిటేషన్, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుగు విధానం , శుభ్రమైన త్రాగునీరు గూర్చి తెలియ జేస్తూ ఓ.ఆర్.ఎస్. మరియు జింక్ మాత్రలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. ఫైరోజ్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా“ నాగేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో హత్య చేసిన భర్త

లేపాక్షి, జూన్ 17 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి మహేష్

లేపాక్షి మండలంలోని నాగానపల్లి గ్రామంలో ఈ నెల 4వతేదీ రాత్రి ఆదినారాయణ తన భార్య సవితను అనుమానంతో హత్య చేసినట్లు డిఎస్పి మహేష్ వెల్లడించారు. డిఎస్పి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఆది నారాయణ భార్యపై వున్న అనుమానంతో 4వ తేదీ రాత్రి భార్యతో ఘర్షణ పడి చివరకు చీరతో ఊపిరాడకుండా బిగించడం జరిగిందన్నారు. ఆమె చనిపోయిన తర్వాత పక్కనే వున్న షెడ్డులో మృతురాలికి ఉరివేసి ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రీకరించారన్నారు. పోస్టుమార్టం నివేదికలో సవిత హత్యకు గురైనట్టు డాక్టర్ పేర్కొనడంతో భర్త ఆదినారాయణను పోలీసులు తమదైన శైలిలో విచారించారన్నారు. దీంతో ఆదినారాయణ నేరాన్ని అంగీకరించడంతో అతన్ని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చడం జరిగిందని డిఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ జనార్ధన్, యుపిఎస్ సిఐ ఆంజనేయులు, ఎస్ఐ మునీర్అహ్మద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో శారీరక, మానసిక ఒత్తిడులు దూరం

- యోగా శిక్షణ కార్యక్రమంలో యోగా గురువు నాగమల్లి ఓబులేష్



రేణుమాకులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగాసనాలు నేర్పిస్తున్న యోగా గురువు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

ప్రతిరోజూ యోగా చేయడంవల్ల శారీరక, మానసిక ఒత్తిడులు దూరమై ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని యోగాను జీవితంలో భాగం



యోగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, విద్యార్థులతో యోగా గురువు నాగమల్లి ఓబులేష్

చేసుకోవాలని యోగా గురువు నాగమల్లి ఓబులేష్ అన్నారు. మండల పరిధిలోని రేణిమాకులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు సాకే భాస్కర్ అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థులకు నాగమల్లి ఓబులేష్ యోగాసనాలు, ప్రణాయామంపై శిక్షణ ఇచ్చి ప్రయోజనాలను వివరించారు. ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి యోగాపై అందరికీ అవగాహన కల్పిస్తోందన్నారు. యోగా వల్ల దీర్ఘకాలిక రోగాలు సైతం నయమవుతాయని ఎందరో ఉపశమనం పొందారన్నారు. ఒక్కో ఆసనంతో ఒక్కో ప్రయోజనం ఉంటుందని ధ్యానం, ప్రణాయామంతో ప్రశాంత లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తికు సన్మానం

- శుభాకాంక్షలు తెలిపిన జై భీమ్ యువజన సంఘం

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తిను జై భీమ్ యువజన సంఘం మంగళవారం ఘనంగా సన్మానించింది. స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తికు శాలువాకప్పి పూజలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యాభివృద్ధి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కార్యదర్శి రాజేష్, కార్యనిర్వాహక సభ్యులు మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమూర్తిను సన్మానిస్తున్న జై భీమ్ యువజన సంఘం నాయకులు

## ఐపీసీ నుంచి బిఎన్ఎస్ గా మార్పు చేసినచట్టాలపై అవగాహన.సీఐ జిఎం శంకర్

కొత్తచెరువు జూన్ 17 ప్రభాతవార్త



గ్రామ సభలో మాట్లాడుతున్న సిఐ జిఎం శంకర్

గ్రామాల్లో సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి వెంటనే పరిష్కరి స్తామని కొత్తచెరువు యుపిఎస్ సిఐ జిఎం శంకర్ పేర్కొన్నారు మండల పరిధిలోని కేశా పురం గ్రామాన్ని మంగళవారం రాత్రి స వ ం య ం ం లో పర్యటించారు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల నుంచి వచ్చే వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ వారి సేవలైన 100కు డయల్ చేసి గ్రామ సమస్యలు తెలియజేయవచ్చును గ్రామంలో ఇప్పటికే వివిధ రకాల చిన్న చిన్న కేసులు ఉంటే లోక్ అదాలత్ లో రాజీ పడి పరిష్కరించుకోవచ్చు అన్నారు ప్రభుత్వం ఇటీవల విడుదల చేస్తా గత సంవత్సరం జూలై 2024 సంవత్సరంలో అమలు లో కి వచ్చిన ఐపిసి నుంచి బి.ఎన్.ఎస్ చట్టాలు గా మార్పు చేసిన వాటిపైన ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామంలో మట్కా గ్యాంబ్లింగ్ అక్రమ మద్యం గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు

## హథిరాం బావాజీ బ్రహోత్సవాలను విజయవంతం చేయండి

-బంజారా ఫౌండేషన్ ఛైర్మెన్ కమల్సింగ్ రాథోడ్

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న బంజారా ఫౌండేషన్ ఛైర్మెన్ కమల్సింగ్ రాథోడ్

18 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవమైన హథిరాం బావాజీ 596వ జయంతి వేడుకలు ఈనెల 29, 30 తేదీల్లో జరుగుతున్నాయని బంజారాలు ప్రతిఒక ్కరూ పాల్గొని విజయవంతం చేయాలని బంజారా ఫౌండేషన్ ఛైర్మెన్ కమల్సింగ్ రాథోడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. జయంతి వేడుకలు నిర్వహణ కోసం మాజీ మంత్రి రవీంద్రనాయక్, మాజీ ఎంపీ సీతారామ్, రాజేంద్రప్రసాద్ గురూజీ, రచయిత కృష్ణనాయక్, రామవత్ సునీల్కుమార్ తదితరులు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. జయంతి వేడుకలు రమేష్గిరి మహారాజ్ చేతుల మీదుగా ప్రారంభమవుతుండగా 29న తిరుపతిలోని గాంధీ రోడ్డులోగల హథిరాం మఠంలో ప్రత్యేక బోగ్ బండరో, పల్లకీ సేవ, ఉంజలసేవ, ఊరేగింపు కొనసాగుతదన్నారు. 30న తిరుమలలోని హథిరాం బావాజీ సమాధివద్ద ప్రత్యేక పూజలు, హథిరాం బావాజీ జీవిత చరిత్రను తెలుపుతూ ప్రత్యేక భజన మండల్లతో సంగీత విభావరి ఉంటుందన్నారు. జయంతి వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు హథిరాం బావాజీ ఆస్తులు ఇప్పటికీ 60శాతం బడాబాబుల చేతుల్లో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, హర్యానా, పంజాబ్, హిమాచల్ప్రదేశ్, సిక్కిం, అస్సాం, మిజోరం, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆస్తుల పరిరక్షణకు ప్రతి ఒక ్కరూ పాటుపడాలన్నారు.

## జెడిఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రాభివృద్ధి

- నిఖిల్ కుమారస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర యువ జనతా దళ్ అధ్యక్షుడు నిఖిల్ కుమార్ స్వామి

పావగడ, జూన్ 17 ప్రభాతవార్త

జెడిఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే కర్ణాటక రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కర్ణాటక రాష్ట్ర యువ జనతాదళ అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి పేర్కొన్నారు మంగళవారం పట్టణంలోని ఆంజనేయ శెట్టి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ప్రజల కోసం జనతాదళ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. హెచ్డి కుమారస్వామి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన గ్రామ వాస్తవ్య కార్యక్రమం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. జెడియస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు నియోజకవర్గ అభివృద్ధి కోసం పది శాతం నిధులను కూడా ఎమ్మెల్యేలు తేలేకపోతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు గారెంటీలను కూడా ప్రజలకు సక్రమంగా అందించడం లేదని ఆరోపించారు. ఎస్టిపియస్ నిధులను ప్రక్క రాష్ట్రాల ఎన్నికలకు ఉపయోగించారని ఆరోపించారు. అంతేగాక వాల్మీకి నిగమ మండలి నిధులను కూడా దురుపయోగం చేశారని ఆరోపణలు చేశారు రెండు సంవత్సరంలలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి జెడిఎస్ పార్టీకి అధికారం కట్ట పెట్టాలన్నారు. యువకులు, మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రశ్మి రామేగౌడ, తుంకూరు జిల్లా జేడీఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్సి అంజినప్ప, తాలూకా అధ్యక్షుడు ఎన్ఎ ఈరన్న, బలరాం రెడ్డి, గోవిందబాబు, సొగడు వెంకటేష్, కెంచగానహళ్ళి గోవిందప్ప చెన్నమల్లయ్య, సత్యనారాయణ చౌదరి, తిరుమణి సురేంద్ర, రాజశేఖర్, గడ్డం తిమ్మరాజు, మంజునాథ్ చౌదరి, కొత్తూరు నాగేష్, గంగాధర్ నాయుడు, మను మహేష్,ఆఫ్ బండ గోపాల్, శకుంతలా భాయి, అంబికా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడిగా వల్లెపు సోమశేఖర్



వల్లెపు సోమశేఖర్

పుట్టపర్తి , జూన్ 17, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజక వర్గం తెలుగుదేశంపార్టీ ఎన్నికల పరిశీలకుడిగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ ను తెలుగుదేశం పార్టీ నియమించింది. ఈ మేరకు మంగళవారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యాల యంనుంచి ఎన్నికలపరిశీలకుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. వల్లెపు సోమశేఖర్ కు ప్రజా సమస్యలపైన, రాజకీయ,సామాజిక అంశాలపై అవగాహన గుర్తింపు ఉండడంతో పార్టీ ఆయనను పరిశీలకునిగా నియమించినట్లు తెలుస్తున్నది. తనకు పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. తన నియామకానికి సహకరించినటువంటి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి , తెదేపా నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోపిడి, ఆమిద్యాల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

- సమస్యలు తెలుసుకొని అవగాహన కల్పించిన ఏవో బి.రామకృష్ణుడు



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఏవో, రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలో ని మోపిడి, ఆమి ద్యాల గ్రామాల్లో మంగవారం మండ ల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా మండ ల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు రైతులతో ముఖా ముఖి నిర్వహించిన వారి సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారాలు వివరి స్తూ పంటల యాజ మాన్య పద్దతులపై అవగాహన కల్పించా రు. వేరుశెనగ, కంది పంటల్లో వచ్చే చీడపీడలు, తెగుళ్ళ వాటి నుండి పంటలను రక్షించుకునేందుకు చేపట్టాల్సి న చర్యలను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం



ఆర్ఎస్కేలో రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

కిసాన్, రాయితీతో యంత్ర పరికరాలు తదితర అంశాలను వివరించారు. అనంతరం వేరుశెనగ పంట పొలాలను పరిశీలించారు. వేరుశెనగకు శెనగపచ్చ పురుగు, పచ్చ దోమ సోకిందని దాని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 1 గ్రామును లేదా ఇమిడాక్లోప్రిడ్ ఒక ఎంఎల్ మందును ఒక లీటరు నీటితో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలన్నారు. వేసవిలో ఉన్న వేరుశెనగ పంటకాలం 90 రోజులు అయింది కనుక ఈ దశలో ఆకుమచ్చ తెలుగు వచ్చే అవకాశ ం ఉందని దీని నివారణకుగాను కార్బండిజం ప్లస్ మ్యాన్కోజబ్ మందును రెండు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని ఏవో బి.రామకృష్ణుడు రైతులకు సూచించారు.

## ఉత్సాహంగా సాగుతున్న తలారి రంగయ్య సేవ్ ఆర్డిటి పాదయాత్ర



సేవ్ ఆర్డిటి పాదయాత్ర నిర్వహిస్తున్న కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య.

కళ్యాణదుర్గం, జూన్ 17 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య సారధ్యంలో జాతీయ జెండాలు చేతబట్టి సేవ్ ఆర్డిటి నినాదంతో సాగుతున్న పాదయాత్ర ఉత్సాహంగా సాగుతోంది. బెలుగుప్ప మండలం బ్రాహ్మణపల్లి తండా నుండి ప్రారంభమైన సేవ్ ఆర్డిటి పాదయాత్ర 14వ రోజున కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చేరుకుంది.అనంతపురం కరువు జిల్లా పేద ప్రజల గుండె చప్పుడు ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ నిబంధనల క్రింద నిలిపివేసిన విదేశీ నిధులను పునః సమీక్షించి కొనసాగించాలని పాదయాత్రలో ప్రజాగళాన్ని వినిపిస్తున్న అంశం పాఠకులకు విధితమే. కరువు ప్రాంతమైన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పేద ప్రజలకు ఎంతో అండగా ఉన్న ఆర్డిటి సంస్థకు నిధులు నిలిచిపోతే నష్టపోయేది పేద ప్రజలేనని, పేద ప్రజల కోసమే నిర్వహిస్తున్న పాదయాత్ర ప్రజలను ఆకట్టుకుంటోంది. తలారి రంగయ్య పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యులు మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ కళ్యాణ్ దుర్గం మండల పరిధిలోని బాల వెంకటాపురం గ్రామం వద్ద సంఘీభావం ప్రకటించి పాదయాత్రకు మరింత ప్రాచుర్యం కల్పించారు. ఆర్ డి టి సంస్థను రాజకీయాలకు అతీతంగా రక్షించుకోవాలని సూచించిన సంగతి పాఠకులకు తెలిసిందే. అనంతపురం జిల్లా ప్రజల కోసం చివరి ప్రయత్నం గా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు ఇతర ముఖ్యలను కలిసి చర్చిస్తామని, రఘువీరారెడ్డి స్పష్టం చేసిన వైనం ఆర్డిటి సంస్థ కరువు జిల్లా అనంతపురంకు ఎంత అవసరమో సూచిస్తోంది. ఈనెల 19వ తేదీన ఆర్డిటి సంస్థ వ్యవస్థాపక అధినేత విన్సెంట్ ఫాదర్ వర్ధంతి సందర్భంగా ఎఫ్ సి ఆర్ ఏ నిధుల సమస్య పరిష్కారం అవుతుందని జిల్లా ప్రజలు ఎంతో ఆసక్తిగా, ఆశతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర తెలుగుదేశం కూటమి ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఆర్ డి టి పరిరక్షణ కోసం సాగిస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయని ప్రజలు ఎదురుచూస్తున్నారనడంలో ఎలాంటి సంశయం లేదు.

## మెరుగైన ఆరోగ్యం యోగాతో సాధ్యం

- జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ శేషాద్రిశేఖర్
- అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం

యోగాలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



అనంతపురం కలెక్టరేట్, జూన్ 17 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ ప్రాంగణంలో మంగళవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ శేషాద్రిశేఖర్ మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్యం యోగాతో సాధ్యమన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగ చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఈబి.దేవి, విద్యుత్ శాఖ డైరెక్టర్ టెక్నికల్ గురవయ్య, వాణిజ్య పన్నుల స్టేట్ జిఎస్టి జాయింట్ కమీషనర్ శేషాద్రి, డిప్యూటి కమీషనర్ మురళిమనోహర్రావు, ఏసిలు నరసింహులు, సోనియా తార, డిప్యూటి అసిస్టెంట్ కమీషనర్ బిఎన్ సుబ్బన్న, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆయుష్ అధికారులు డాక్టర్ రామ్కుమార్, డాక్టర్ లాల్యానాయక్, డెమో త్యాగరాజ్ ,డిప్యూటి హెచ్ఇఒ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము రాజశేఖర్రెడ్డి, మారుతిప్రసాద్, నవోమి, తదితరులు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్రమోడికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్కు ధన్యవాదాలు తెలిపారు.

## తల్లికి వందనం విమర్శలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

-సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కమిట్మెంట్ ఉన్న లీడర్స్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 17 ప్రభాతవార్త

అమ్మ ఒడి పేరుతో ప్రతి విద్యార్థి నుండి 2 వేలు రూపాయలు తీసుకొని జగన్మోహన్రెడ్డి తాడేపల్లికి తరలించినట్టుగా అందరూ అలానే చేస్తారనుకోవడం అవివేకమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తల్లికి వందనం పథకంపై వైసిపి చేస్తున్న విమర్శల మీద ఆయన ఘాటుగా స్పందించారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తల్లికి వందనం అందుకున్న ప్రతి అమ్మ సంతోషంగా కనిపిస్తోందన్నారు. అయితే ఇది వైసిపి నాయకులు జీర్ణించుకోలేక తల్లికి వందనం పథకం మీద విమర్శలు చేస్తున్నారన్నారు. నారా లోకేష్ 2 వేల రూపాయలు తీసుకున్నట్టు నిరూపించమంటే ఏ ఒక్క నాయకుడు కూడా ముందుకు రావడం లేదన్నారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇచ్చారని కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద 13 వేల రూపాయలు అందించిందన్నారు. గతంలో అమ్మ ఒడి ఎప్పుడు వస్తుందా అని తల్లిదండ్రులు ఎదురుచూసేవారని, ఆర్థిక ఇబ్బందులతో కష్టాలు చూశారన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం పాఠశాల తెరిచిన రోజే తల్లుల ఖాతాల్లోకి డబ్బు జమ చేశారన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కమిట్మెంట్ అన్నారు. గతంలో పార్టీలు చూసి పథకాన్ని ఇస్తే ఎలాంటి సిఫార్సులు రాజకీయాలకు తావు లేకుండా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ ఈ పథకాన్ని అందించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. మెగా డిఎస్సి, అన్నా క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వద్దు, ప్రస్తుతం తల్లికి వందనం, ఇదే నెలలో అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటివి అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పోయినా అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

## కరువు సంక్షోభ నిర్వహణ ప్రణాళికను అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 17 ప్రభాతవార్త

కరువు సంక్షోభ నిర్వహణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కరువు సంక్షోభ నిర్వహణ జిల్లాస్థాయి కమిటీ సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు కరువు సంక్షోభ నిర్వహణ ప్రణాళికను పక్కాగా తయారు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామస్థాయి నుండి కరువు నివారణపై ఇప్పటి నుండే ముందస్తు ప్రణాళిక సంబంధిత శాఖ పరిధిలో చర్యలు తీసుకోవాలని, అలాగే వాటిని అమలు చేసే క్రమంలో ప్రతి డాక్యుమెంట్స్ ఫోటోస్ జియో కోఆర్డినేటర్తో తీసుకోవాలని, వాటిని భద్రపరచాలని ఆదేశించారు. ప్రతి శాఖ వారు కరువు నివారణ కొరకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా, హెచ్ఎన్ఎస్ఎస్, హెచ్.ఎల్.సి కాలువలకు ఇరువైపులా పొలం గట్ల వెంబడి వ్యవసాయ, ఉద్యానవన అధికారులు డ్వామా శాఖతో సమన్వయం చేసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. కరువు సమయంలో పశువులకు సంబంధించి గడ్డి, దాణా, నీళ్లు, మందులు అందుబాటులో వుంచే విధంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు మెరుగుపడే విధంగా జిల్లా పరిషత్ సిఇఒ, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ప్రతిరోజు ఉదయం పంచాయతీ స్థాయిలో చెత్త సేకరణ మరియు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిని సారించి పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని పనులు కల్పించాలని, ఫీల్డ్ సిబ్బంది పనితీరుపై ప్రత్యేక నిఘా వుంచి పనులు పూర్తి చేయాలని, సక్రమంగా పనిచేయకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జెడ్పి సిఇఒ రామసుబ్బయ్య, డ్వామా పిడి సలీం బాష, సిపిఓ అశోక్కుమార్, పలువురు వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హై వోల్టేజ్తో ఫ్రిజ్లు ఫ్యాన్లు కాలి బూడిద

కనేకల్లు జూన్ 17 ప్రభాతవార్త

కణేకల్లు పట్టణంలోని ఇందిరమ్మ కాలని లో హై ఓల్టేజ్ కారణంగా భారీ ఎత్తున స్థానిక వాసుల గృహపకరణలు కాలి బూడిద పాలయ్యాయి.గత కొన్నాళ్లుగా విద్యుత్ శాఖ ఎల్ఏం కు హై,లో ఓల్టేజ్ సమస్య సరి చేయాలని వీధి వాసులు పిర్యాదు చేస్తున్న పట్టించుకో లేదని బాధితులు తెలిపారు. సోమవారము ఉదయం 10 గంటలకు కరెంట్సప్లై ఆగిపోయింది.మధ్యహ్నం 3 గంటల నుండి స్థానికులు ఎల్ఏంకు విద్యుత్ శాఖ పిర్యాదుల నం టోల్ ఫ్రీ 1912 కు ఫోన్లు చేయగా రాత్రి 9.30 గంటలకు ఎల్ ఏం వచ్చి కాలని ప్రారంభంలో ఉన్న పిర్ల చావిడి వద్ద కాస్త కాలిన కండక్టర్ తీగను సరి చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించి పోయాడు.తర్వాత అర్ధరాత్రి నుండి ఒక్కసారిగా హై ఓల్టేజ్ తో ఈ దుర్ఘటన సంభవించిందని కాలని నివాసులు గృహపకరణలు కోల్పోయిన బాధితులు వాపోతున్నారు. లక్షల విలువ గల టీవీలు ఫ్రిజ్లు ఫ్యాన్లు కాలి బూడిద అయినాయని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు.

